క్లుప్తంగా

పరిశుభ్రతతో ఫైలేరియా వ్యాధి దూరం



ఫైలేరియా కిట్లు ఇస్తున్న డాక్టర్ సాహితి

తుంగతుర్తి : పరిశుభ్రతతో ఫైలేరియాను దూరం చేయవచ్చని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సాహితి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగు నాయక్, డాక్టర్ రుస్మీ, ఎంఎల్ షబ్బుద్దీన్, హెచ్ఈఓలు బొమ్మగాని నర్సయ్య, సముద్రాల సూరి, వైద్యసిబ్బంది భారతి, శైలజ, గాజుల సోమయ్య, యాదగిరి, నర్సింహాచారి, నవీన్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

నూతనకల్ : బోదకాలు నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మలేరియా జిల్లా అధికారి సాహితి అన్నారు. గురువారం స్థానిక పీహెచ్‌సీలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి, కిట్లను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, జిల్లా ఫైలేరియా సబ్ యూనిట్ అధికారి నర్సయ్య, మండల వైద్యాధికారి కీసర అశ్రితారెడ్డి, హెచ్ఈఎస్ తాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దివస్

తిరుమలగిరి : అనంతారం మోడల్ స్కూల్లో గురువారం హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బాలరాజు మాట్లాడారు. భారత దేశం స్వాతంత్ర్యం సాధించక పూర్వమే దేశంలో ప్రజలందరినీ ఐక్యంగా నిలిపిన భాష హిందీ అన్నారు. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు హసీనా, నస్రత్ సుల్తానా, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగారం : విద్యార్థులు మాతృభాషతో పాటు జాతీయ భాష అయిన హిందీపై పట్టు సాధించాలని మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ కుంట రమేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పసునూర్ మోడల్‌స్కూల్లో జాతీయ హిందీ భాష దివస్‌ను పురస్కరించుకొని విద్యార్థులకు హిందీ భాషపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఉపన్యాస, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు రెడ్డబోయిన నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోటార్ రిక్షాలు అందించాలి

దురాజ్‌పల్లి : బాదుగ రిక్షా కార్మికులకు ప్రభుత్వం మోటార్ రిక్షాలను అందించాలని ఏఐటీయూసీ ప్రాంతీయ అధ్యక్షుడు దంతాల రాంబాబు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన రిక్షా కార్మికుల యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రిక్షా కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రాంతీయ వర్గ అధ్యక్షుడు దాముల ఆశోక్, ఏఐటీయూసీ ప్రాంతీయ మాజీ అధ్యక్షుడు బొమ్మగాని శ్రీనివాస్, వాడపల్లి వెంకన్న, బూర వెంకటేశ్వర్లు, రిక్షా యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నా పోస్టర్ల ఆవిష్కరణ

పెన్‌పహాడ్ : కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 22న ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి మట్టి అంజిబాబు గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నోముల వెంకన్న, అబ్బగాని కాశయ్య, బోడ సైదులు, లక్ష్మణ్‌బాబు, లింగయ్య, వెంకన్న, సైదులు, మల్లయ్య, దుర్గయ్య, రాములింగం, వీరస్వామి, మల్లయ్య, ఆయోధ్య పాల్గొన్నారు.

ముగిసిన క్రీడలు

పెన్‌పహాడ్ : నాగులపాటి అన్నారం జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఈఓ నకిరేకంటి రవి మాట్లాడారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన దాత సుందరి రామారావు సోదరుడు సుందరి లక్ష్మి-రూప్సీ జ్ఞాపకార్థం రూ. 5వేలు విలువ చేసే బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం దశరథరామారావు, సర్పంచ్ మీసాల రమణ, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, మైసయ్య, ఆశోక్, శ్రీలత, జానకి, విజయలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

నాగారం : దళితబంధు, బీసీబంధు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని ఈటూరులో గురువారం గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పథకాల్ని బీఆర్ఎస్ వారికే ఇస్తుండటంతో సామాన్య ప్రజలకు తీరని నష్టం జరుగుతుందన్నారు. అనంతరం దళిత, బీసీ బంధుల్లో జరుగుతున్న అక్రమాలపై ఎంపీడీఓ జి.శోభారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగి లింగం, సురేష్, బాబు, నాగరాజు, యాదగిరి, ఎర్ర రాంబాబు, మహిళలు పాల్గొన్నారు.



ఈటూరులో ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు

బీటీ రోడ్డుకు మోక్షమెప్పుడో..!

- గుంతలమయంగా మారిన సూర్యాతండా గ్రామ రహదారి
- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న గిరిజనులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



సూర్యాతండాకు వెళ్లే మట్టి రోడ్డు

చివ్వెంల : చివ్వెంల మండల కేంద్రం నుంచి దాదాపు అన్ని గ్రామాలకు బీటీ సౌకర్యం ఉంది. కానీ సూర్యాతండా మాత్రం బీటీ రోడ్డుకు నోచుకోవడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం సూర్యాతండాకు మాత్రం మొండి చెయ్యి చూపింది. రాజకీయ కారణాల వల్లే సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని తెలుస్తోంది. కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారు. ప్రస్తుతం గ్రామ యువకులు అంతా ఏకమై గ్రామ అభివృద్ధి కోసం ప్రయత్నం సాగిస్తున్నారు.

రోడ్డు సరిగా లేకపోవడంతో..

మండలంలోని ఎర్ర సూర్యాతండా గ్రామంలో సుమారు 121 కుటుంబాలు జీవిస్తున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం 421 జనాభా ఉండగా, ప్రస్తుతం 550 దాటింది. ఆయా కుటుంబాలు శతాబ్ద కాలంగా ఇక్కడే నివసిస్తున్నాయి. వీరంతా వ్యవసాయం, వ్యవసాయ కూలీలపైనే ఆధారపడి జీవిస్తున్నారు. మండల కేంద్రానికి కేవలం 2 కి.మీ దూరంలో ఉన్న సూర్యాతండాకు కనీసం బీటీ రోడ్డు కూడా లేదు. రోడ్డు సౌకర్యం లేక ప్రజలు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు.

ప్రయాణం.. నరకం..

సూర్యానాయక్ తండా గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా గుంతలమయంగా మారింది. కనీసం ఆటోలు కూడా నడవలేని పరిస్థితి నెలకొంది. ఇక అంబులెన్స్ వారు సైతం పేషెంట్లను మండల కేంద్రంలోని సూర్యాపేట-ఖమ్మం రహదారి వరకు తీసుకువచ్చి ఆస్పత్రికి తీసుకువెళ్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో ఈ రోడ్డుపై ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. మొత్తం జారుడు బురదతో నిండి ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాహనాలు పాడవుతున్నాయి

గ్రామానికి రాకపోకలు సాగించాలంటే గుంతల రోడ్డుపై ప్రయాణించాల్సి ఉంటుంది. దీంతో వాహనాలు త్వరగా పాడవుతున్నాయి. ప్రభుత్వాలు ఎన్నిమారినా రోడ్డు మాత్రం మారడం లేదు. అధికారులు స్పందించి బీటీ రోడ్డు మంజూరు చేయాలి.

– దారావత్ వీరన్ననాయక్, గ్రామస్తుడు

ఎన్నో ఏళ్లుగా..

తాతల కాలం నుంచి గ్రామానికి రోడ్డు లేదు. మేమే నడకతో జీవితం కొనిగాం. మా తర్వాతి తరాలు కూడా మాలాగే కష్టాలు పడుతున్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా రోడ్డు వేయలేదు. అధికారులు సమస్యను పరిష్కరించాలి.

– దారావత్ బాలునాయక్, గ్రామస్తుడు

రోడ్డు మంజూరైంది

సూర్యాతండా గ్రామానికి 2కి.మీ మేర రోడ్డు నిర్మాణానికి రూ. 2కోట్లు మంజూరు అయ్యాయి. త్వరలో పనులను ప్రారంభిస్తాం. గ్రామస్తుల సమస్య పరిష్కరిస్తాం.

– ధరావత్ లింగానాయక్, బీఆర్ఎస్, చివ్వెంల

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ



భానుపురి : సుబ్రహ్మణ్యశాస్త్రి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పెన్‌పహాడ్ : అనంతారంలో కట్ల నాగమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి

భానుపురి : 45వ వార్డు విద్యానగర్‌కు చెందిన అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు జూలూరు సుబ్రహ్మణ్యశాస్త్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో ఆతడి చిత్రపటానికి గురువారం మంత్రి జగదీష్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, మారిపెద్ది శ్రీనివాస్, సంజీవ్ నాయక్, జూలూరు వెంకట వశిష్ఠ శర్మ, శ్రీనాథ్ శర్మ, సావిత్రి, దుర్గా ప్రసాద్, యల్లంబట్ల రమేష్ శర్మ, ఉప్పల ఆదిత్య శర్మ, పింగళి నాగరాజు శర్మ, వేదం గురునాథ శర్మ, చిలుకూరి లక్ష్మీనారాయణ శర్మ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : అనంతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ల నాగార్జున సతీమణి కట్ల నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆమె మృతదేహానికి మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి నివాళులర్పించారు. అలాగే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మామిడి గోపయ్య ఇటీవల మృతి చెందగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరదరామయ్య, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, ఉప్పల ఆనంద్, కోడి సైదులు, దంతాల వెంకన్న, బిట్టు నాగేశ్వర్‌రావు, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు తండ్రి కల్లెట్లపల్లి రాములు(75) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి గురువారం మృతుడి కుటుంబసభ్యులను సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు రైతు సమన్వయ సమితి రాష్ట్ర నాయకుడు గుండకండ్ల చంద్రారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ఏ రజాక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, జాజిరెడ్డిగూడెం జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్, ఎర్ర యాదగిరి, మారినేని శ్రీనివాస్‌రావు, పోలేబోయిన బాలముల్లు, చిల్లర చంద్రమౌళి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

చివ్వెంల : బీబీగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దండుపల్లి వెంకయ్య అనారోగ్యానికి గురికావడంతో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి గురువారం ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ భూక్యా సంజీవ్ నాయక్, పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాది భిక్షం, ఉట్కూరి సైదులు, చింతలపాటి చిన్న శ్రీరాములు, చింతలపాటి భరత్, మొండికత్తి వెంకటేశ్వర్లు, చిప్పలపల్లి జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.



నాగారం : ఫణిగిరిలో రాములు మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీష్ రెడ్డి



చివ్వెంల : పరామర్శిస్తున్న మంత్రి జగదీష్ రెడ్డి

దళితబంధు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న వంగూరి దివ్య, సంధ్య

నాగారం : తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ఈటూరు గ్రామానికి చెందిన అక్కాచెల్లెళ్లు వంగూరి దివ్య, సంధ్యలు తమకు దళితబంధు యూనిట్ మంజూరు చేయాలని కోరుతూ గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే తల్లిదండ్రులను కోల్పోయి ఎవరూ లేక ఒంటరిగా మారామని తెలిపారు. తమకు ఆస్తి, పాస్తులు ఏమీ లేవని.. దళితబంధు యూనిట్‌ను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగూరి దామోదర్, వంగూరి ఉపేందర్, పేరాల గోపీ, వంగూరి సందీప్, లవకుమార్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు గర్వకారణం

సూర్యాపేటటౌన్ : వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేస్తూ ఉత్తమఉపాధ్యాయులుగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మల్లుపల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో టీపీటీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు కల్లూరి నాగయ్య, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు ఏనుగులక రమేష్, మండల ఉత్తమ ఉపాధ్యాయులు కనుకుర్తి శ్రీనివాస్‌నాయుడు, బుర్ర శ్రీనివాస్‌లను సన్మానించారు. కార్యక్రమంలో భూపతి శ్రీనివాస్, బచ్చుపల్లి శంకర్‌రావు, మధుసూదన్‌రావు, చిలుక శ్రీనివాస్, ముత్త శ్రీనివాస్, గునగంటి కృష్ణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి



పెన్‌పహాడ్ : ర్యాలీలో పాల్గొన్న అంగన్‌వాడీలు



ఆత్మకూరులో సమ్మెలో కూర్చున్న అంగన్‌వాడీలు

పెన్‌పహాడ్ : అంగన్‌వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నాలుగో రోజు సమ్మెలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, సెంటర్ అద్దెలు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ రణపంగ లలిత, మామిడి వసంత, లక్ష్మి, జానీబేగం, జయమ్మ, మంజుల, వెంకటమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఆత్మకూర్ (ఎస్) : అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఆత్మకూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్లు గురువారం సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి నెల టీఏ, డీఏతో పాటు గ్యాస్ బిల్లులను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకే పథకాలు సరైంది కాదు



మాట్లాడుతున్న మల్లు నాగార్జున రెడ్డి

దురాజ్‌పల్లి : తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడం సరైన పద్ధతి కాదని అధికార పార్టీ నేతలు తప్పుడు ఆలోచనను మానుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చే విధానాన్ని మార్చుకొని అర్హులైన పేదలు, బడుగు, బలహీన వర్గాల ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు, నగరపు పాండు, కోట గోపి పాల్గొన్నారు.

పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే

నూతనకల్ : భూమి, భుక్తి, వెట్టిచాకిరీ నిర్మూలన కోసం నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే అని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో పాల్గొని అమరులైన సాయుధ యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్‌లకు సాయుధ పోరాటంతో ఎలాంటి సంబంధం లేదని అన్నారు. రాజకీయ మనుగడ కోసం సాయుధ పోరాటాన్ని వాడుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, కందాల శంకర్‌రెడ్డి, బుర్ర శ్రీనివాస్, దండా వెంకటరెడ్డి, బొజ్జ శ్రీను, తొట్ల అచ్చయ్య, ఎర్ర ఉపేందర్, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, పోలెపాక నగేష్, క్యాంపుసుందర్ పాల్గొన్నారు.

హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

నూతనకల్ : ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసుల రూపంలో ప్రభుత్వం ప్రజా హక్కులను అణగదొక్కుతోందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. దళిత బంధు ఇవ్వాలని కోరుతూ ధర్నా చేసిన వారిని పోలీసులు స్టేషన్‌కు తరలించడంతో వారు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేసి మాట్లాడారు. దళిత బంధులను కేవలం మాల సామాజిక వర్గానికే కేటాయించడం పట్ల మండల పరిషత్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించడాన్ని జీర్ణించుకోలేని అధికారులు, పోలీసులు, అధికార పార్టీ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. హక్కుల కోసం పోరాడే ప్రజలను స్టేషన్‌కు తరలించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పథకాలు అందకున్నా మౌనంగా ఉండాలని, ఆందోళన కార్యక్రమాలు చేపట్టకుండా గ్రామస్తులతో హామీ తీసుకున్న తర్వాత ఎస్ఐ వారిని విడుదల చేశారు.



పోలీసుల అదుపులో ఉన్న పెదనెమిల గ్రామస్తులు

17న నైజాం విముక్త అమృతోత్సవాలు

సూర్యాపేట : నైజాం కబంధ హస్తాల నుంచి తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా సెప్టెంబర్ 17న జిల్లా వ్యాప్తంగా జాతీయ పతాకం ఆవిష్కరించనున్నట్లు నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు అవ్వ శ్రీనివాస్ తెలిపారు. గురువారం సూర్యాపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనాటి తెలంగాణ ప్రజల పోరాటాల ఫలితంగా అప్పటి భారత హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలో వల్ల 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం విముక్తి పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పర్వతం శ్రీధర్, కార్యదర్శులు గట్ల సోమయ్య, గజ్జల వెంకట్ రెడ్డి, ఉత్సవ సమితి సభ్యులు మహేశ్వరం రవిచంద్ర, పసునూరి దినేష్ బాబు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ

సూర్యాపేట : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45వ వార్డులో హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ ఆరు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకుడు సయ్యద్ సలీం, వెంకటరామ, రుద్రంగి సత్యనారాయణ, లోడె నరేష్, కోమటి చంద్రశేఖర్, సుప్రియ, ఆర్‌పీ పల్లవి, విజయ, ఉపేంద్ర చారి, వసీమ్ హర్షాద్, కుక్కడపు సాయిలు, సంపత్, కళ్యాణ్ పాల్గొన్నారు.

బాటసారులకు అన్నదానం

భానుపురి : అమావాస్యను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్‌లో శ్రీహరిహరపుత్ర అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం భక్తులకు, బాటసారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరాణా వ్యాపారస్తుల అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్యకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి నిర్వాహకులు వాకకట్టు అంజనేయులు, బ్రహ్మాండపల్లి దేవి దత్తు, వాడకట్టు సంతోష్, వాన కృష్ణ, దయానంద్, రూపాదేవి, విజయలక్ష్మి, సాయిమణి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు



భానుపురి : సూర్యాపేటలో దీక్షకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు



చివ్వెంలలో దీక్షలో పాల్గొన్న నాయకులు

భానుపురి : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం కొనసాగాయి. ఈ సందర్భంగా దీక్షలకు 23వ వార్డు కౌన్సిలర్ సొమ్మ జానీ, బీసీ ఎంఎల్ ప్రజావాదం సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, గొట్టెల నరసయ్య, ఏర్పుల లక్ష్మయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, అన్నపూర్ణ, పద్మ గౌడ్‌లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ పట్టణ నాయకులు దండి నిమాని బాబు మాదిగ, మారేపల్లి సావిత్రి, బోడ శ్రీరాములు, పుట్టల మల్లేష్, దైద వెంకన్న, దాసరి వెంకన్న పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం కొనసాగాయి. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి గంగరాజు, అధికార ప్రతినిధి మిరియాల చిన్ని, ముఖలపల్లి మధు, కోట లింగయ్యమాదిగ పాల్గొన్నారు.

చివ్వెంల : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు నిర్వహిస్తున్న దీక్ష గురువారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ, చెరుకుపల్లి సతీష్, లింగస్వామి, మోహన్, సైదులు, ప్రభాకర్, రమేష్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు శ్రీరాములు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పుట్టల మల్లేష్, గంగారపు నాగార్జున, గుగ్గిళ్ల శాంసన్, అరవింద్, భాస్కర్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ కొండగడుపుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలేనిరాహార దీక్షల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోలేపాక అంజయ్య, చెరుపాక గంగరాజు, వెంకన్న, పోతరాజు భానుప్రకాష్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్డీఆర్ జన్మదిన వేడుకలు



నూతనకల్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు



తిరుమలగిరిలో..

నూతనకల్ : మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇన్నాయిల రవి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి ఫౌండేషన్ అధ్యక్షురాలు కృష్ణవేణి, సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్ రెడ్డి, బొప్పుపల్లి అంజయ్య, గుగులోతు కృష్ణ, గఫార్, తుంగతుర్తి విద్యాసాగర్‌రావు, బండపల్లి యాదగిరి, జటంగి గణేష్, నెల్లుట్ల మహేష్, మరికంటి రమేష్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు. అలాగే తిరుమలగిరి, రాయినిగూడెం, తొండ, గుర్తి, నాగారం, అర్వపల్లి, మద్దిరాల, పెన్‌పహాడ్ మండలాల పరిధిలోని గ్రామాల్లో కూడా దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ నాయకుడు బైరబోయిన మహారాజు వేర్వేరుగా దామోదర్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

నాగారం : గణేష్ ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నాగారం మండల ఎస్ఐ జి.మత్తయ్య అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో వినాయక మండపాల ఏర్పాటుకు ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా ముందస్తుగా పోలీసుశాఖ అనుమతి తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాలను ప్రతిష్టించే నిర్వాహకులు పూర్తి వివరాలతో పోలీస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆయనతో పాటు పోలీసు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి

దురాజ్‌పల్లి : జనాభా ప్రాతిపదికన బీసీలకు 60 శాతం సీట్లు కేటాయించనందుకు రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని బీజేపీ నాయకుడు బోళ్ల కరుణాకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు వైద్య, విద్య, రాజకీయ రంగాల్లో తగిన స్థానం కల్పించాలని కోరారు. బీసీల అభివృద్ధికి ఏ పార్టీ ముందడుగు వేస్తుందో అదే పార్టీకి అధికారం కట్టబెట్టాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకుడు విజయ్, గిరి, నరసింహ, విజయ్, శ్రీనాథ్, విద్యా కుమార్, మల్లేష్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు

అర్వపల్లి: ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో స్థానిక పల్లె దవాఖాన ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ బూక్యా నగేష్ మాట్లాడారు. చిన్నచిన్న విషయాలకు క్షణికావేశానికి లోనై ఆత్మహత్యలు చేసుకోవద్దని అన్నారు. మానసిక సమస్యలు ఉన్నవారు 14416 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్‌చేసి సమస్యల నుంచి పరిష్కారం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం మంజుల, ఏఎన్ఎంలు సైదమ్మ, శకుంతల, ఆశాకార్యకర్తలు నాగమ్మ, వసంత, పద్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ పోలీసులకు రివార్డులు

తుంగతుర్తి : ఈ నెల 9న నిర్వహించిన జాతీయ లోకాదాలత్‌లో భాగంగా తుంగతుర్తి, నాగారం పోలీస్ సర్కిల్ పరిధిలో అత్యధికంగా ఏకకాలంలో 573 కేసులకు పరిష్కారం చూపిన పోలీసు సిబ్బందిని గురువారం తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌లో సీఐ బ్రహ్మమురారి అభినందించారు. అనంతరం వారికి నగదును రివార్డుగా అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ఏఎస్ఐలు ఖాజా మోహినోద్దీన్, రాంకోటి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వరి సాగులో తడి, పొడి విధానంతో మేలు

మద్దిరాల : వరి సాగులో తడి, పొడి విధానంతో పంటకు మేలు జరుగుతుందని స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎండీ.జీషాన్ అలీ అన్నారు. గురువారం మద్దిరాల మండల పరిధిలోని గోరెంట్ల గ్రామంలో సీసీఎక్స్, స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వరిలో తడి, పొడి విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దామెర్ల వెంకన్న, సీసీఎక్స్ జిల్లా ఇన్‌చార్జ్ రాజేష్, యాకూబ్ నాయక్, శరత్‌బాబు, బొదయ్య, కన్నె వీరన్న, శేరి వెంకట్‌రెడ్డి, భాస్కర్, ప్రతాప్, లింగయ్య, రాములు, లింగరాజు, లింగానాయక్, అంజయ్య, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

రహదారి పరిశీలన

నూతనకల్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ నుంచి మాచనపల్లి ఆవాసం గుగులోతు తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టనుండడంతో ఆ రహదారిని గురువారం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారి డి.సత్యానంద్ మాట్లాడుతూ రూ. 6కోట్ల 40లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, ఉప సర్పంచ్ మన్నెపు రమేష్ పాల్గొన్నారు.

ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

అర్వపల్లి : పద్దెనిమిది సంవత్సరవాలు నిండిన వారు, అలాగే అక్టోబర్ 1 నాటికి పద్దెనిమిది ఏళ్లు నిండే ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందడానికి దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 19 వరకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి గడువు ఉందని తెలిపారు. ఇదే చివరి అవకాశమని పేర్కొన్నారు.